## మహిళా దినోత్సవ వేడుకల్లో ఝాన్సీలక్ష్మీ

**రాయచోటి రూరల్, మార్చి 8, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ వేడుకల్లో చైతన్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ లక్ష్మీ అన్నమయ్య జిల్లా ప్రజా రవాణాధికారి ఆధ్వర్యంలో బుధవారం రాయచోటి డిపో నందు జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చైతన్య మహిళా సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.ఝాన్సీ లక్ష్మీ రాయచోటి ప్రభాకర్ నర్సింగ్ హోం గైనకాలజిస్ట్ డా.హరిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.హరిణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర చాలా కీలకమైందని అటువంటి మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని కుటుంబంలో కూడా మగ పిల్లలతో పాటు ఆడపిల్లలకు కూడా సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఝాన్సీ మాట్లాడుతూ మగవారితో పాటు ఆడవారు కూడా అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిణామమన్నారు. అనంతరం రాయచోటి డిపోకు చెందిన హనీఫా, మదనపల్లె-1 డిపోకు చెందిన హేమవతి, మదనపల్లె-2 డిపోకు చెందిన గిరిజమ్మ పీలేరు డిపోకు చెందిన లక్ష్మీదేవి, రాజంపేటకు చెందిన మస్తా నమ్మను సత్కరించి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి జగదీష్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకుడు యహియా బాషా, ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ నాయకులు నాగభూషణ్‌రెడ్డి, వైఎస్ఆర్ యూనియన్ నాయకులు రామ్మోహన్, మహిళలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సేవా మూర్తులకు సన్మానం

**ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 8, ప్రభాతవార్త**



మురుకూటి సూర్యనారాయణ రెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు ఆక్యుపంక్చర్ క్లినిక్ నందు రోటరీ ఇన్నర్ వీల్ నాయకురాలు ఉషారాణి ని, జెవివి కార్యదర్శి సునీతని సన్మానించారు. ప్రొద్దుటూరు పట్టణంలో అనేక సేవా కార్యక్రమంలు చేస్తున్న మహి ళలకు సన్మానించారు. కార్యక్రమంలో మురుకూటి సేవా ట్రస్టు ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి సురేష్, డా.శివారెడ్డి, డా. చక్రధర్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**పీలేరు, మార్చి 8 ప్రభాతవార్తః**



మండల మహిళా సమాఖ్యలో మహిళలకు ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. ఈపోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మణరెడ్డి, పురు షోత్తంరెడ్డి, సీసీలు బాబు, రాఘవ రెడ్డి, రామచంద్ర, రమేష్, నరసింహులు, మండల సమాఖ్య అధ్యక్షులు పర్వీన్ తాజ్, కవిత, గీతాంజలి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు సంఘమిత్రలు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పీడీ చేతులు మీదుగా బుధవారం ఉత్తమ అంగన్‌వాడీ కార్యకర్తగా అవార్డు అందుకున్న పీలేరు మండలం సుబ్బాచారి సందు అంగన్‌వాడీ కార్యకర్త రెడ్డెమ్మ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేశారని తెలిపారు. ఈసందర్భంగా మహిళలు అంగన్‌వాడీ కార్యకర్తను సన్మానించారు.

## 400 లీటర్ల ఊట ధ్వంసం కేసు నమోదు

**పీలేరు, మార్చి 8 ప్రభాతవార్తః**



స్థానిక ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు బుధవారం మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీలోని పుట్టావాండ్లపల్లె గ్రామం చుట్టుపక్కల దాడులు నిర్వహించగా సుమారు 400 లీటర్ల నాటుసారా ఊట బెల్లం ఉండగా వాటిని ధ్వంసం చేసి కేసు నమోదుచేశామన్నారు. ఈదాడి లో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది లోకేష్, సుధాకర్, సురేష్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జకియా ఖానంకు సన్మాన సభ

**కలకడ, మార్చి 8 ప్రభాతవార్తః**



మండల కేంద్రంలో బుధవారం ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి నందు ఓ ప్రయివేటు కార్యాలయంలో ఎమ్మెల్సీ జకియా ఖానంకు సన్మాన సభ నిర్వహించామని అన్నా రు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ జకియా ఖానంకు సన్మాన సభను నిర్వహించామన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివద్ది సాధించడం కోసం ఎమ్మెల్సీ జకియాకణం ఉదాహరణగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్రత్యేక హోమాలు

**బద్వేలు అర్బన్, మార్చి 08**

**ప్రభాతవార్త :**



ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సావానికి ముందుగా బుధవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, ట్రెజరర్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్య, దరిశి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి వైభవ్ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో వేద పండితులు బోయలకుంట్ల సుబ్బనరసయ్య, ఆలయ అర్చకులు అన్నదానం సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో గణపతి హోమంతో పాటు పలు రకాల హోమాలను శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సంఘంతో పాటు పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు భారీ స్థాయిలో ప్రత్యేక హోమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆర్యవైశ్యులు స్వయం ఉపాధి కోసం ఉపయోగంగా ఉండే విధంగా శ్రీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనేక సంవత్సరాలుగా నెరవేరని ఈ కాంప్లెక్స్ కల నేడు నెరవేరిందని, ఈ కాంప్లెక్స్ ద్వారా ఎంతో మంది ఆర్యవైశ్యులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ నెల 10వ తారీఖున కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్‌ను పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, అధికారుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు సుబ్రమణ్యం, కొలిశెట్టి రమేష్, సత్యనారాయణ, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాసులు దర్శి మదుసూదన్, తులసి నాగరాజ, చింతకుంట చెన్నకృష్ణ, ఓలేటి సురేంద్ర, సిద్దయ్య మరియు మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, వల్లంకొండు ధనలక్ష్మీ, కుప్పం శర్వాణీ, కొలిశెట్టి సుధాతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో మహిళా దినోత్సవం

**మదనపల్లె, మార్చి 8 ప్రభాతవార్త:**



మదనపల్లెకు సమీపాన పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుస్థాయిలో ఉండాలని పేర్కొన్నారు. మహిళలు విద్య, క్రీడా రంగాల్లో కూడా ముందంజులో ఉంటున్నారని తెలిపారు. విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రతిభ కనపరచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు, విద్యార్థినిలు, మహిళలు పాల్గొన్నారు.

## బిడ్డతో సహా గర్భిణి మృతి

**మదనపల్లెక్రైం, మార్చి 8 ప్రభాతవార్త:**



మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో నిండు గర్భిణి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. కుటుంబసభ్యుల కథనం మేరకు మదనపల్లె రూరల్ మండలం పోతబోలు పంచాయితీ తురకపల్లెకు చెందిన రుక్సానా(25)కు ఏడేళ్ళ క్రితం తరిగొండకు చెందిన నజీర్‌బాషాతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు కలరు. ప్రస్తుతం రుక్సానా మూడవ కాన్పుకు వారం రోజుల క్రితం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి చికిత్సల కోసం రావడం జరిగింది. అయితే ఆమెకు హైబీపి ఉండటంతో మదనపల్లె వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతిలో సిమ్స్‌లో చేరి ఒక్కరోజుచికిత్స తీసుకొని ఇంట్లోనే ఉన్నారు. కాన్పుకు బుధవారం తెల్లవారు జామున 2గంటల ప్రాంతంలో నొప్పులు రావడంతో జిల్లా ఆసుపత్రికి వచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్యులు బిపి ఎక్కువుగా ఉందని తెలిపారు. అయి నప్పటికి ఆసుపత్రి సిబ్బంది కాన్సుకసం తీవ్రంగా ప్రయత్నించారు. ఉద యం ఐదుగంటల సమయంలో గర్భిణి మృతి చెందింది. అయితే మగబిడ్డకు జన్మ నిచ్చింది. అప్పటికే ఉమ్మనీరు కాగి బిడ్డకూడా మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు. మృతదేహాలను కుటుంబ సభ్యులు స్వగ్రానికి తీసుకెళ్ళిపోయారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి మాట్లా డతూ రుక్సానాకు అధిక రక్తపోటు కారణంగా సకాలంలో ఆసుపత్రికి తీసుకు రాలేకపోవడంతో తల్లిబిడ్డలు మృతి చెందినట్లు పేర్కొన్నారు.

## యువకునిపై పోక్సోకేసు నమోదు

**మదనపల్లెక్రైం, మార్చి 8 ప్రభాతవార్త:**

మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి తీసుకెళ్ళి యువకుడి పై పోక్సో కేసు నమోదుచేసినట్లు ఒకటవ పట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు. మదనపల్లె రూరల్ మండలం మాలేపాడు పంచాయితీలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(15)మదనపల్లెలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతోంది. ఈ విద్యార్థిని ఈనెల 4న పాఠశాలకు వస్తుండగా మాలేపాడు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ మంజునాథ్(24) పిలుచుకొని వెళ్లిపోయాడు. స్థానికులు గుర్తించి బాలిక కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో బాలిక తండ్రి ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశ్యాడు. దీంతో పోలీసులు బాలిక కర్నాటక రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తించి స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఫిర్యాదు మేరకు మంజునాథ్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితున్ని త్వరలో అరెస్టు చేయనున్నట్లు తెలిపారు.

## లారీ క్లీనర్‌పై మూకుమ్మడి దాడి

**మదనపల్లెక్రైం, మార్చి 8 ప్రభాతవార్త :**

లారీ క్లీనర్‌పై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ సంఘటన మదనపల్లె పట్టణంలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకుపట్టణంలోని ఎస్టేట్‌కు చెందిన నవాజ్‌బాషా లారీ క్లీనర్‌గా పని చేస్తాడు. ఇతను రాత్రి ఏస్టేట్‌లో చిల్లర అంగడి వద్ద సరుకులు కొనుగోలు చేస్తుండగా రెండు వర్గాల వారు గొడవపడ్డారు. అక్కడే ఉన్న నవాజ్ బాషా వారిని అడ్డుకొని గొడవ పడవద్దని మందలించాడు. దీంత ఆగ్రహించిన వారు ఇతనిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. వారి దాడిలో తీవ్రంగా గాయ తడిన ఆయన్ను కుటుంబసభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెండవ పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**మదనపల్లెక్రైం, మార్చి 8 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో చౌకబియ్యం పంపిణీ చేసే వాహన డ్రైవర్ దుర్మరణం పాలైన సంఘటన మదనపల్లెలో బుధ వారం జరిగింది. మదనపల్లె రూరల్ మండలం కోళ్ళబైలు పంచాయితీ బాబుకాలనీకి చెందిన రెడ్డిశేఖర్ కుమారుడు జీవన్‌ప్రకాష్(25) ఇదే ప్రాంతంలో చౌకబియ్యం పంపిణీ చేసేవాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను బుధవారం మద్యాహ్నం సొంత పనిపై మదనపల్లె పట్టణానికి వచ్చి తిరిగి బాబుకాలనీకి వెలుతుండగా నీరుగట్టువారిపల్లె ఇస్తిమా మైదానం సమీపాన ముందు వెలుతున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డు డివైడర్ లో ఉన్న లైటింగ్ స్థంభాన్ని ఢీకొని అక్కడిక్కడే పడిపోయాడు. స్థానికులు ఆయన్ను ఆటోలో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహం శివపరీక్ష నిమిత్తం ఆసుపత్రిమార్చురికి తరలించతో తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమయ్యారు.

## బాలికల ఆత్మరక్షణపై అవగాహన పెంచుకోవాలి


**మదనపల్లెక్రైం, మార్చి 8 ప్రభాతవార్త**



నేటి పరిస్తితులకు అనుగుణంగా బాలికలు ఆత్మరక్షణపై అవగాహన పెంచుకోవాలని మదనపల్లె డివైఈఓ క్రిష్ణప్ప అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాటశాలలో కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రక్షిస్తాన్ పథకం కింద అన్ని ప్రభుత్వ ఎంపిపి జిల్లాపరిషత్, కేబివిపి, మోడల్, మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇస్తారన్నారు. చిత్తూరుకు చెందిన రపేష్ ఎడ్యుకేషనల్ వేల్ఫేర్ సొసైటి, గుంటూరుకు చెందిన శ్రీశ్రీనివాస సర్వీస్ సొసైటి వారు ఈ శిక్షణాకార్యక్రమాలను ఇస్తారన్నారు. 15రోజులు పాటు ఈ శిక్షణ ఉంటుందని మదనపల్లెలో యోధ మార్షల్ ఆర్ట్స్‌వారు ఈ శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి పాఠశాల హెచ్‌ఎంలు పద్మావతి, యోధ మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు సతీస్, కరాటే మాస్టర్లు విజయ్, శ్రీ శ్రీనివాససర్వీస్ సొసైటి రీజనల్ డైరెక్టర్ అమర్‌నాథ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామసముద్రంలో మహిళా దినోత్సవం

**రామసముద్రం, మార్చి 8 ప్రభాతవార్త:**



మండలంలోని స్త్రీ శక్త భవనంలో డ్వాక్రా మహిళలచే అంతర్జాతీయ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీనివాసులు, సంఘమిత్ర మంజులా మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు ఏర్పడక మునుపు ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు వచ్చేవారు కారని ఇప్పుడు డ్వాక్రాతో మహిళలకుఅన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారని స్వయం కృషితో కుటుంబపోషణ చేసుకొంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘమిత్రాలు, మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరస్వామి గరుడోత్సవం

**రామసముద్రం, మార్చి 8 ప్రభాతవార్త:**



రామసముద్రం మండలం చెంబకూరు పంచాయితీలో జరుగుతున్న గట్టు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి గరుడో త్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామికి కళ్యోణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం చెంబకూరు పురవీధుల్లో గరుడోత్సవాన్ని మేళతాలా లతో నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులు తీర్థప్రసాదాలు అంద జేశారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, బ్రాహ్మణులు, గాండ్లసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కలికిరిలో మహిళా దినోత్సవం

**కలికిరి, మార్చి 8 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయంలో బుధవారం వెలుగు ఏపిఎం దేవసేన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, వీల్‌చైర్ పోటీలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు ఏపిఎం దేవసేన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చేయూత ఏపిఎం వెంకటరమణ, వెలుగు సిసిలు, మహిళలు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో సర్పంచ్ లక్ష్మీప్రసన్న

**కలికిరి, మార్చి 8 ప్రభాతవార్త :**

పీలేరు నియోజకవర్గంలోని చింతపర్తి నుండి వాల్మీకిపురం వరకు బుధవారం జరిగిన యువతనే లోకేష్ పాదయాత్రలో కలకడ మండలం కదిరాయ చెరువు పంచాయితీ సర్పంచ్ లక్ష్మీప్రసన్న పాదయాత్రలో పాల్గొని యువనేత నారాలోకేష్‌కి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పంచాయితీలోని తెలుగు దేశం పార్టీ స్థితిగతులపై యువనేతకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీకి రావాల్సిన నిధులు సక్రమంగా విడుదల చేయకపోవంతో పంచా యితీల అభివృద్ధి సర్పంచ్‌లకు ఇబ్బందికరంగా మారిందని యువనేతకు తెలి పారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే పంచాయితీలకు రావాల్సిన నిధులను సకాలంలో మంజూరు చేసి పంచాయితీలు సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకొంటామని లోకేష్ పేర్కొన్నారు.

## శ్రీజ్ఞానాంభిక కళాశాలలో మహిళా దినోత్సవం

**మదనపల్లెక్రైం, మార్చి 8 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన టూటౌన్ సిఐ ఎస్.మురళీక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక శిశువు తల్లి గర్బంలో పడినప్పటి నుంచి ఆమె తనువు చాలించే వరకు ఎన్నో రకాలైన రక్షణ చట్టాలు మహిళలకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. సృష్టిలో అత్యంత ప్రాముఖ్యమైన పాత్ర మహిళలదే నన్నారు. వారి సేవలను వెలకట్టలేనివన్నారు. మహిళలకు మనరాష్ట్ర ప్రత్యేకంగా దిశయాప్‌ను ప్రవేశపెట్టిందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, పోర్డు స్వచ్చంద సంస్థ డైరెక్టర్ లలితమ్మ సిరికల్చర్ సైంటిస్టు డాక్టర్ దీపలను సిఐ సన్మానించారు.

## మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడాలి

**కురబలకోట, మార్చి 8 ప్రభాతవార్త :**

మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడితే విజయం సాధిస్తారని మిట్స్ కళాశాలకు చెందిన శ్రీదేవి అన్నారు. బుధవారం మిట్స్‌కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ సమానత్వం సాధికారతే సమాజ ప్రగతికి మూలమన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ గీతాదేవి మాట్లాడుతూమహిళలు ఇంటా బయట చేస్తున్న సేవలను వెలకట్టలేనివన్నారు. గౌరవం, సమానత్వం, ప్రాధాన్యత, మహిళలకు కల్పించాలన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యంకల్పిస్తే ప్రతిరోజూ మహిళా దినోత్సవమేనని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ విడిది కేంద్రాల ఏర్పాటు

**కురబలకోట, మార్చి 8 ప్రభాతవార్త:**

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర కురబల కోట మండలంలో 11నుంచి ప్రారంభం కానున్నదని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా 10న రాత్రి గౌనివారిపల్లె వద్ద ఉన్న కేవిఎస్ఆర్ కళ్యాణ మండపంలో నారాలోకేష్ విడిది చేయనున్నారు. అక్కడ ఏర్పాట్లును, అదేరోజు రాత్రి కంటేవారిపల్లె వద్ద 11న విడిది చేయనున్న ఏర్పాట్లును కురబలకోట మండలం టిడిపి నాయకులు వైజి.సురేంద్రయాదవ్, మండల క్లస్టర్ వైజి.వెంకటరమణ పరిశీలించారు. గౌనివారిపల్లె వద్ద ఏర్పాట్లును రాజంపేట నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ ఏర్పాట్లను పరిశీలించారు.

## లోకేష్ పాదయాత్రకు స్వాగత ఏర్పాట్లు

**మదనపల్లె, మార్చి 8 ప్రభాతవార్త :**



మాజీ మంత్రి యువనేత టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ మదనపల్లె నియోజకవర్గంలో మూడు రోజులు ఆపటు చేపట్టబోయే యువగళం పాదయాత్రను పెద్దఎత్తున విజయవంతం చేసేలా టిడిపి నాయకులు కొణిదల శ్రీకాంత్ నవన్ పెరవలి స్వాగతం ఏర్పాట్లు చేస్తున్నారు. రాజంపేట టిడిపి ఎంపి అభ్యర్థి గంటా నరహరి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. బుధవారం సాయంత్రం మదనపల్లె నియోజకవర్గంలోని కాశీరావుపేటకు పాదయాత్ర చేరుకోనుంది. లోకేష్ బసచేసే వద్ద కార్యకర్తలకు కావాల్సిన ఏర్పాట్లును లోకేష్ సమకూర్చారు. గురువారం ఉదయంనుంచి రాత్రి వరకు కాశీరావుపేట నుంచి దేవతానగర్ వరకు లోకేష్ పాదయాత్ర కొనసాగుతుంది. శుక్రవారం జరిగే బారీబహిరంగసభ కు మూడు మండలాల నుంచి కార్యకర్తలను తీసుకువచ్చేలా వాహనాలను ఏర్పాటు చేశారు. రూ.20వేల వాటర్ బాటిల్స్‌ను సిద్దం చేశారు. వంశీ శ్రీనరసింహ, రాజేష్, రాటకొండ నిరంజన్ నాని, మహేష్, రాటకొండ లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయడంలో కీలకపాత్ర వ్యవహరిస్తున్నారు.

## చేనేత సదస్సును జయప్రదం చేయండి


### టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు చినబాబు

**మదనపల్లె, మార్చి 8 ప్రభాతవార్త:**

యువనేత నారాలోకేష్ పాదయాత్రలో భాగంగా గురువారం చేనేత కార్మికులతో సమావేశం కానున్నట్లు రాష్ట్ర తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు తెలిపారు. బుధవారం దేవతానగర్‌లోని రాజంపేట పార్లమెంటు టిడిపి జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. లోకేష్ ఆధ్వర్యంలో చేనేత సమస్యలపైన లోకేష్ చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి చేనేత సంఘం నాయకులు మోడెం సిద్దప్ప, మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్, పఠాన్‌ఖాదర్‌ఖాన్, దొరస్వామినాయుడు, నాదేండ్ల అరుణ్‌తేజలు పాల్గొన్నారు.

## మహిళా అధ్యాపకుల పనితీరు అభినందనీయం

**ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 8, ప్రభాతవార్త**



మహిళా అధ్యాపకుల పనితీరు అభినందనీయమని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ అరకట వేముల హరినారాయణ తెలిపారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం లోని కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ మహిళ అధ్యాపకులు కళాశాల అభివృద్ధికి, విద్యార్థి విద్యార్థినుల భవిష్యత్తు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని వారి సేవలు తమ కళాశాలకు ఎంతో అభినందనీయమని మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి మహిళా అభ్యున్నతికి మంచి సందేశాత్మకంగా ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్, శ్రీకాంత్ రెడ్డి రామ్మోహన్ మోనయ్య సాయి అధ్యాపక అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ముద్దనూరులో కొవ్వొత్తుల ర్యాలీ

**ముద్దనూరు మార్చి 8, ప్రభాతవార్త**



ముద్దనూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బుధవారం రాత్రి 7 గంటలకు క్యాండిల్స్ ని వెలిగించి, స్థానిక పాత బస్టాండ్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళా పోలీసులు, పాఠశాల బాలికలతో, ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ముద్దనూరు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఈ, కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ నాగశేషారెడ్డి, కానిస్టేబుల్ రమేష్, మహిళా పోలీసులు వాణి, మీనాక్షి లు పాల్గొనడం జరిగింది.

## కవయిత్రి మొల్లకు నివాళి

**కడప వైద్యవిభాగం, మార్చి 8, ప్రభాతవార్త:**



కడప నగరం కోటిరెడ్డి సర్కిల్ వద్ద ఉన్న కవయిత్రి మొల్ల విగ్రహానికి మహిళా దినోత్సవం సందర్భంగా మొల్ల ప్రభ సేవా సమితి అధ్యక్షులు మల్లెల రామానుజులు వారి బృందం పూలమాలలతో సత్కరించారు. ముందుగా రాజకీయ, సాంఘిక, సాహిత్య సేవలందిస్తున్న మహిళా మణులు డా.శ్రీమతి పెద్దిరెడ్డి నీలవేణి, మార్కెట్ యార్డు ఛైర్మన్ గంగాదేవీ, కనకమహాలక్ష్మీ స్కూల్ కరస్పాండెంట్ మరియు రాష్ట్ర బీసీ కన్వీనర్ లలితా భాయ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి మరియు మార్కెట్ యార్డు డైరెక్టర్ జయశ్రీ, బీసీ సంఘ మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత రిటైర్డ్ టీచర్ రాణి, కృష్ణ బలిజ/పూసల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పసుపులేటి విజయ్‌కుమారి, కార్యదర్శి ధనలక్ష్మి, కార్యకర్త వెంకటలక్ష్మి, తాళ్లూరి ఈశ్వరమ్మలకు మహిళా దినోత్సవం సందర్భంగా శాలువా, పూలమాలలతో సత్కరించారు. రామాయణాన్ని సరళంగా రాసిన కవయిత్రి మొల్ల ఆదర్శనీయమని రామానుజులు తెలిపారు. సేవా సమితి ఉపాధ్యక్షులు, సీపీ బ్రౌన్ బాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి మహిళా దదినోత్సవం గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో డా.పెద్దిరెడ్డి నీలవేని, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగ మయ్య, శాలివాహన సంఘం కార్యదర్శి తప్పెట రామసుబ్బయ్య, తాళ్లూరి నరసింహులు, సేవా సమితి ప్రధాన కార్యదర్శి మోత్కూరి శివయ్య, శ్రీశ్రీ జగన్మాత మారెమ్మ దేవత ధర్మకర్త న్యాయవాది పుష్పగిరి ప్రదక్షిణ సేవా సభ్యులు సట్టి భార్గవి, జానుమది సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్, ఏపీ సంచార జాతుల సంక్షేమ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపు లేటి మనోజ్‌కుమార్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన వ్యక్తి మృతి

**లక్కిరెడ్డిపల్లె, మార్చి 8, ప్రభాతవార్త:**



మండలంలోని మద్దిరేవుల, ఈడిగపల్లెకు చెందిన తుమ్మల వెంకట రమణ (74) నెల రోజులుగా కనిపించ లేదని ఫిబ్రవరి 14వ తేదీన మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బుధవారం మద్దిరేవులకు రెండు కి.మీ దూరంలో వేపగా పరిగణ గడ్డిలో శవమై శవమై కనిపించాడు. మృతుడు మతిస్థిమితం లేని వ్యక్తి అని ఫిబ్రవరి 14 నుంచి కనిపించకుండా పోవడంతో పోలీసులు దర్యాప్తు కూడా ప్రారంభించారు. ఎస్సై వినోద్ కుమార్ కొన్ని రోజులు గాలింపు చర్యలు చేపట్టి మతిస్థిమితం లేని వెంకటరమణ ఎక్కడికో వెళ్లిపోయా రని తెలపడంతో కుటుంబ సభ్యులు ఆశ వదులుకున్నారు. గ్రామస్థులు పనుల కోసం ఆ ప్రాంతానికి వెళ్లగా వెంకటరమణ వేసుకున్న దుస్తులను గుర్తించి శవం వెంకటరమణగా గుర్తించి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలపగా పోలీసులు కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## వైభవంగా ఉరుసు ఉత్సవాలు

**దువ్వూరు, మార్చి 8, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామం లో వెలసిన శ్రీజమాలయ్య ఉరుసు ఉత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా దర్గాకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. బండలాగుడు పోటీల్లో చెన్నూరు మండలం రాచిన్నాయ పల్లెకు చెందిన బాలయ్య ఎద్దులు ప్రథమ స్థానం నిలిచి రూ.30వేలు, ఆళ్లగడ్డకు చెందిన విజయ్‌కుమార్ ఎద్దులు రూ.20వేలు, ప్రొద్దుటూరుకు చెందిన శశికుమార్ ఎద్దులు రూ.10,116 గెలుచుకున్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఉరుసు ఉత్సవాల్లో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రూరల్ సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డిలు బందోబస్తు నిర్వహించారు.

## స్ఫూర్తి షార్ట్ ఫిలిం ఆవిష్కరించిన్న ఎస్పీ

**కడప క్రైం, మార్చి 8, ప్రభాతవార్త:**



స్ఫూర్తి పేరుతో మహిళల భద్రతకు పోలీసు శాఖ కృషి చేస్తున్న తీరును కళ్లకు కడుతూ యువ దర్శకుడు బాల ఆధ్వర్యంలో రూపొందించిన షార్ట్ ఫిలింను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆవిష్కరించారు. బుధవారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకల్లో భాగంగా ఎస్పీ అన్బురాజన్ ఔత్సాహిక యువకులు రూపొందించిన షార్ట్ పిలింన్ తిలకించి సందేశాత్మకంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ పూజితా నీలం, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, పోలీస్ యూనిట్ వైద్యులు డా.పి.మేరీ సుజాత, ఏఓ జ్యోతి, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, దిశా డీఎస్పీ వాసుదేవన్, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పి

**కడప క్రైం, మార్చి 8, ప్రభాతవార్త:**



మహిళ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పోలీసు సంక్షేమ వైద్యశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళా సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతిఒక్క మహిళా ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో డా.మమతేశ్వరి జంగా, డా.పావని, డా.రేఖరావు, డా.హిమబిందు, మాధుర్యలు వైద్య పరీక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ పూజితా నీలం, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, పోలీస్ యూనిట్ వైద్యులు డా.పి.మేరీ సుజాత, ఏఓ జ్యోతి, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, దిశా డీఎస్పీ వాసుదేవన్, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, వైద్యులు, గ్రామ వార్డు సచివాలయ మహిళా పోలీసులు, మహిళా హోంగార్డులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి

### సబ్‌ఇన్స్పెక్టర్ ఇనయ్‌తుల్లా

**రాయచోటి, మార్చి08**

**ప్రభాతవార్త**



విద్యార్థులు చదువతో పాటు సంస్కారం నేర్చుకుని ఉన్నత శిఖరాలుకు ఎదగాలని రాయచోటి సబ్ ఇన్స్పెక్టర్ ఇనయ్‌తుల్లా కోరారు. బుధవారం సన్‌రైజ్ స్కూల్ ఆధ్వర్యంలో ఎస్వి విద్యామందిర్ పాఠశాలలో పదో తరగతి వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన ఇనయ్‌తుల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ అద్యక్షులు మహమ్మద్ పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అద్యక్షుడు మహమ్మద్ మాట్లాడుతూ మంచి చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలన్నారు. రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సాంకేతి కతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎద గాలన్నారు. విద్యతో పాటు మానసిక పిల్లలు ఎదగాలని డా.నాగేంద్ర కోరారు. ప్రస్తుత కార్పోరేట్ వ్యవస్థలో విద్యార్థుల్లో మొండితనం, పిరికితనం పెరుగుతుండడం ఆందోళన కలిగిసో ్తందని డా.సుధాకర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు భారత దేశ సంస్కృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాన్ బాష, ఎస్వి.విద్యా మందిర్ కరస్పాండెంట్ రమణారెడ్డి, ఏఎస్ఐ బాబు నాయక్, హెడ్‌మాస్టర్ రెడ్డెప్ప, చిత్ర, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్యాణమిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

**పులివెందుల రూరల్, మార్చి 8, ప్రభాతవార్త :**



తెలుగు యూనివర్శిటీ మాజీ వైస్‌ఛాన్స్‌లర్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పురావస్తు, ప్రదర్శనల శాఖ సంచాలకులు ఆచార్య పి.చెన్నారెడ్డి రచించిన కల్యాణమిత్ర పుస్తకాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బుధవారం పులివెందులలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆచార్య పి.చెన్నారెడ్డి ముందుముందు మరెన్నో దేశానికి ఉపయోగపడే గ్రంథాలు రచించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, రాష్ట్ర నూర్‌బాషా సంఘం నాయకులు రసూల్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాట్లు పంపిణీ

**కొండాపురం, మార్చి 8, ప్రభాతవార్త :**



కొండాపురం మండలంలోని తాళ్లప్రొద్దుటూరులో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల బాల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాట్లు, బాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయుడు జయ అంకిరెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.సి.అంకిరెడ్డి, సెక్రెటరీ శివ నారాయణరెడ్డి, ట్రెజరర్ సురేంద్ర, సీనియర్ ప్లేయర్ వాణి, రవికుమార్‌రెడ్డి, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల సమాఖ్యలో సిబ్బంది, గ్రామ సమాఖ్య సహాయకులు హాజరై ఆటల పోటీల్లో పాల్గొన్నారు. లెమన్, టీస్పూన్, మ్యూజికల్ ఛైర్ నందు విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్ ఓబీ ఏసీ ధనుంజయ, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

**మానవ జీవితానికి వెలుగునిచ్చిన మహిళలు :**

మానవ జీవితానికి వెలుగునిచ్చిన మహిమ గల వారు మహిళలు అని కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం కొండాపురంలో సీఐ ఆధ్వర్యంలో విద్యార్థినులు, పోలీసులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతే అంతర్జాతీయ మహిళా దినోత్సవం లక్ష్యం

**వేంపల్లె, మార్చి 8, ప్రభాతవార్త :**



మహిళా సాధికారతే అంతర్జాతీయ మహిళా దినోత్సవ లక్ష్యమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఉర్దూ పాఠశాల హెచ్ఎం ఖాజా పర్వీన్, ఉర్దూ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం షకీలాభాను, ఐఈఆర్టీ యశోధ, కుట్టు శిక్షణ కేంద్రం నిర్వాహకురాలు నాగరత్నమ్మలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవులు, నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, సత్తార్, శివ, సుబ్బరాయుడు, రాఘవయ్య, వెంకటేష్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని నాలుగురోడ్ల కూడలిలో కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు బాలికలతో కలిసి ర్యాలీ చేశారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రఘురాం, తిరుపాల్‌నాయక్, ఏఎస్సై అన్వర్‌బాషా, హెడ్ కానిస్టేబుళ్లు మధుసూధనవర్మ, ఆంజనేయులు, అయ్యావారురెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు వద్దు

**బాలికల చదువుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలి : -కలెక్టర్ గిరీష పిఎస్**

**రాయచోటి.మార్చి08 ప్రభాతవార్త**



బాల్యవివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుదవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని తమ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి కేక్ కట్ చేసి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టి బాలికా విద్యను ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు ఆడ మగ తేడా లేకుండా పిల్లలందరిని సమానంగా చదివించాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఈ పోటీ ప్రపంచంలో మహిళలు అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ ప్రోత్సహాకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ఏ సమస్య వచ్చిన భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా విద్యావంతురాలు కావాలి

**ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి**

**రాయచోటి. మార్చి 08 ప్రభాతవార్త**



మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికాభివృద్ధి చెందాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ధనలక్ష్మి పేర్కొన్నారు. బుదవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఎన్‌జివో హోంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అని రంగాలలో రాణిస్తున్నారని ప్రతి మహిళా విద్యావంతురాలై ఆర్థికంగా మరింత అభివృద్ధి చేయాలన్నారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రోత్సాహమిస్తోందని, విద్యార్థినిలు ప్రభుత్వ ప్రోత్సహాకాలు అందిపుచ్చుకోవాలన్నారు. మహిళలు కుటుంబ వ్యవస్థలో ప్రముఖ పాత్ర పోషిస్తూ కుటుంబ అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళలు శక్తి సామర్థ్యాలను వారి కుటుంబ అభివృద్ధికే కాకుండా సమాజ అభివృద్ధికి తోడ్పాటు అయ్యేలా ప్రతి మహిళా ముందుకు రావాలన్నారు. స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఇలా ప్రతి అంశంలో మహిళలు కీలకంగా మారిందని, నేడు ప్రపంచం మొత్తం మహిళల అభివృద్ధి వైపు చూస్తోందన్నారు. ఈ సందర్భంగా వైద్య, పోలీస్, సచివాలయం, ఐసిడిఎస్ డిపార్టమెంట్స్, గుడ్ నైబర్స్ ఎన్జీవో ఆర్గనైజేషన్‌లో ప్రతిభ చూపిన మహిళా ఉద్యోగులను శాలువతా సనా్మనించారు. కార్యక్రమంలో సిడిపివోలు, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు జగన్ తోడ్పాటు

**బద్వేలు, మార్చి 08 ప్రభాతవార్త :**



మహిళా సాధికారత కోసం ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ తోడ్పాటు అందించారని వైఎస్సార్ సీపీ 12వ వార్డు ఇన్‌ఛార్జ్ తోట నాగేశ్వరరావు అన్నారు. అన్ని రంగాలలో మహిళలు ముందుండాలనే ఉద్దేశ్యంతో వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేశారన్నారు. మంత్రి పదవులలోనూ, ఇటు కార్పోరేషన్ ఛైర్మెన్ పదవులలోను, ఎమ్మెల్సీ, జడ్పీటీసి, ఎంపీపీ పదవులలోను మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ రోజు మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించడమేగాక వారు కూడా పురుషులకు ధీటుగా రాణించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదన్నారు. సమానమైన స్థానం కల్పించి ముందుకు నడిపిస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**దువ్వూరు, మార్చి 8, ప్రభాతవార్త:**



సమాజంలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక బ్యాంకు ఆవరణలో బ్యాంక్‌లో పని చేస్తున్న మేరీ విశాలా, అమూల్య మహిళా ఉద్యోగులను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకులో మహిళల కోసం అధిక వడ్డీలతో ఉపాధి కల్పిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకులో డ్వాక్రా మహిళలకు రుణాలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కిశోర్, ఖాతాదారులు పాల్గొన్నారు.

# రామాపురం మండలానికి వరించిన నేషనల్ అవార్డు

**రామాపురం.మార్చి08 ప్రభాతవార్త**



మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బి.రాచపల్లికు చెందిన ఉత్తమ ప్రకృతి వ్యవసాయ ఐటి రైతు మోపురి శ్రీనాధరెడ్డి బెస్ట్ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు డిల్లీలో వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర తోమర్ పలువురి ప్రముఖుల చేతులు మీదుగా ఐకార్-ఐ, ఏఆర్ఐ లో అందుకుని వారి మన్ననలు పొందారు. రైతు శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతూ నా సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఉత్పత్తులు ఇతర రైతులకు నుంచి సేకరించిన ఉత్పత్తులు యొక్క రుచి నన్ను గుర్తింప చేసిందన్నారు. అంతేకాక గత 3 సంవత్సరాల నుంచి సొంత నూతన వ్యవసాయ విధానాలను కూడా పరిగణలోకి తీసుకొని పంటల సాగు చేస్తున్నానన్నారు. డ్రై సోఇంగ్, మామిలో లైవ్ మల్చింగ్, చిరుదాన్యాల సాగు, అయిదు అంచెల నమూనాతో 365 రోజులు ఆదాయం, పచ్చదనం, పలు అంతర పంటల నమూనాతో జీవ వైవిద్యం పెంపుదల, వరిలో నూతన విధానాలతో దేశీ విత్తన సాగు, అటవీ సంపద జీవ వైవిద్యం పెరుగుదల కు 54 రకాల అడవి మొక్కల పెంపకం లాంటి మొదలగు ఉన్నత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని అవార్డు ప్రధానం చేయడం జరిగిందన్నారు.ప్రకృతి వ్యవసాయంకు యువత ముందుకు రావాలని,రాబోవురోజుల్లో వ్యవసాయమే రాజ్యపాలన చేస్తుందన్నారు.

# చిన్నమండెం ఏపిఎంకు బెస్ట్ ఉమెన్ అవార్డు

**చిన్నమండెం.మార్చి08 ప్రభాతవార్త**



విజయవాడ కళాక్షేత్రంలో బుదవారం జరిగిన రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవం సమావేశంలో దబెస్ట్ ఉమెన్ ఏపిఎం అవార్డును అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం ఏపిఎం ఎస్.దేవసేనకు చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ (ఐఎఎస్)లు అందజేశారు.

# శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల హుండీ లెక్కింపు

**పెండ్లిమర్రి, మార్చి 8, ప్రభాతవార్త:**



శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల ఆలయ శాశ్వత హుండీలను బుధవారం దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి ఎస్.జనార్ధన్ పర్యవేక్షణలో ఆలయ పాలక మండలి ఛైర్మన్ ఎ.రాజగోపాల్‌రెడ్డి మరియు ఇండియన్ బ్యాంక్ కడప సిబ్బంది, భక్తాదుల సమక్షంలో లెక్కించారు. హుండీ ద్వారా రూ.9,79,865, అక్కదేవతల హుండీ ద్వారా రూ.19,93,365, బండి అన్నస్వామి హుండీ ద్వారా రూ.2,25,355, పుట్ట ఆంజనేయస్వామి హుండీ ద్వారా రూ.1,38,575, శివుని విగ్రహం వద్ద ఉంచిన హుండీ ద్వారా రూ.23,922 వెరసి మొత్తం రూ.33,60,982 ఆదాయం వచ్చింది. ఈ మొత్తాన్ని బ్యాంకు నందు జమ చేయడం జరిగిందని కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

# కలెక్టర్, జేసిలను సన్మానించిన ఏపిజిఇఎ అన్నమయ్య జిల్లా మహిళా విభాగం

**రాయచోటి టౌన్.మార్చి08 ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపిటిఇఎ అన్నమయ్య జిల్లా మహిళా విభాగంతో కలిసి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు యర్రపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.గురుప్రసాద్, జిల్లా మహిళా అద్యక్షురాలు శ్రీమతి కవిత, జిల్లా కార్యదర్శి కుసుమకుమారి మరియు జిల్లా కోశాధికారి యం.సుధాకర్‌రాజు, జాయింట్ సెక్రటరీ కృష్ణవేణి, రాయచోటి తాలూకా అద్యక్షులు ఓ.సాయికుమార్, కార్యదర్శి సుజిత్, ఉపాధ్యక్షులు కె.కవిత, కె.సదాశివరెడ్డి, యం.శ్రీనివాసులు నాయక్, హౌస్ బిల్డింగ్ డైరెక్టర్ యం.సిద్దయ్య, పి.రాజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిదశ నుంచే మహిళా చట్టాలపై అవగాహన అవసరం

**న్యాయమూర్తి ఎన్.సరస్వతి**

**రాజంపేట అర్బన్, మార్చి 8 ప్రభాతవార్త**



విద్యార్థిదశ నుంచే మహిళలకు ఉన్న చట్టాలు, వాటివల్ల కలిగే ప్రయోజనాలు, భద్రత గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట న్యాయమూర్తి ఎస్.సరస్వతి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక బాలికల జూనియర్ కళాశాల వసతిగృహంలో విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ గృహహింస, పోస్కో చట్టం, భరణం, విడాకుల చట్టాలతో పాటు పలు చట్టాలపై విద్యార్థులకు వివరించారు. చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవడం వల్ల సమాజంలో ఇబ్బందులు పడుతున్న మహిళలకు వివరించి చట్టాల గురించి తెలియజేసి చైతన్యపరిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. పురుషులతో పాటు స్త్రీలకు కూడ ఆస్తిలో సమానహక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రేఖారాని, హాస్టల్‌వార్డెన్ శోభారాణి, కోర్టు సిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రాజు హైస్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు**

స్థానిక రాజు హైస్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి ఉత్సవాల్లో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ అంటే శక్తిని అని, సహనానికి మారుపేరు స్త్రీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, ప్రీతి, వాణి, నీలవేణి, గాయత్రి, ఫర్వాన తదితరులు పాల్గొన్నారు.

# నూతన పైప్‌లైన్ నిర్మాణం

**పోరుమామిళ్ళ రూరల్, మార్చి 8ప్రభాతవార్త:**



మేజర్ పంచాయతీ పరిధిలోని బెస్త వీధిలోని స్టార్ హైస్కూల్ సంధులో, పూల బజార్ వీధిలో ప్రజల అభిప్రాయాల మేరకు నూతన పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టామని పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశ్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా వెంటనే పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలు సమస్యలను వెంటనే పరిష్కరించడ ంతో ప్రజలు ఆయనకు కృతజ ్ఞతలు తెలియజేశారు.

# రెండు కార్లు ఢీ : పలువురికి గాయాలు

**ఓబులవారిపల్లె, మార్చి 8, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం కడప - చెన్నై జాతీయ రహదారిలో బుధవారం బొమ్మవరం క్రాస్ రోడ్డు వద్ద రెండు కార్లు ఢీకొనడంతో కార్లలోని పలువురికి గాయాలయ్యాయి. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు అధికం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరో పక్క హైవే పక్కన గల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రోడ్డు ప్రమాదాలు అదుపు చేసి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సమతా సైనిక్ దళ్

**ఓబులవారిపల్లె, మార్చి 8, ప్రభాతవార్త:**



ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి దుర్గాప్రసాద్‌ను మదనపల్లెలో మర్యాదపూర్వకంగా అన్నమయ్య జిల్లా సమతాసైనిక్ దళ్ అధ్యక్షులు సుబ్బనరసయ్య, ఉపాధ్యక్షులు చెంగయ్యలు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు దళితుల సమస్యలు పరిష్కరించాలని తెలిపినట్లు చెప్పారు. అన్ని విధాలా ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్సీ, ఎస్టీ సబ్సిడీ రుణాలు, వివిధ పథకాల అమలుకు కృషి చేయాలని తెలపడంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో సమతాసైనిక్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

# మల్లూరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**చిన్నమండెం.మార్చి08 ప్రభాతవార్త :**



మల్లూరమ్మ తల్లి ప్రజలందరిని చల్లగా చూడు తల్లి అంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధరెడ్డిలు ప్రార్థించారు. చిన్నమండెం మండలం మల్లూరమ్మ జాతర సందర్భంగా బుదవారం మల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రూ.1కోటి నిధులతో మల్లూరమ్మ ఆలయ విస్తరణ పనులు త్వరలో మొదలు కానున్నాయన్నారు. మల్లూరమ్మ ఆలయ ఖ్యాతిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మల్లూరు కొత్తపల్లిలో రూ.50లక్షలతో చేపట్టిన రామాలయ నిర్మాణ పనులు భేషుగ్గా ఉన్నాయని అన్నారు. మల్లూరమ్మ జాతర సందర్భంగా చిన్నమండెం మండలంలో పలువురు నాయకులు ఇచ్చిన విందులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనాధరెడ్డిలు హాజరయ్యారు.

# డా॥ గిరీష్ కుమార్ సంఘీ సేవలు అభినందనీయం

**డా॥ గిరీష్ కుమార్ సంఘీ జన్మదిన సందర్భంగా మహిళలకు సన్మానం**

**బద్వేలు అర్బన్, మార్చి 08 ప్రభాతవార్త :**



వార్త దినపత్రిక సిఎండి డా॥ గౌరవ్ సంఘీ జన్మదిన వేడుకలు బద్వేలు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నిహిర షుగర్ హాస్పిటల్‌లో మధుమేహ వైద్య నిపుణులు డా॥ కోటా సరస్వతి, డా॥ కోటా సుమన్ ఆధ్వర్యంలో సుమారు 100 మందికి మధుమేహ పరీక్షలు, బీపి పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. మెడికల్ క్యాంప్‌ను ఆర్యవైశ్య మహాసభ స్టేట్ లీగల్ సెల్ అడ్వైజర్ పి.వి.ఎన్.ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు.

**మహిళలకు ఘన సన్మానం :**

వార్త దినపత్రిక సిఎండి డా॥ గిరీష్ కుమార్ సంఘీ జన్మదిన సందర్భంగా పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాధ వృద్ధులకు తినుబండారాలు, పండ్లు వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిహీర షుగర్ హాస్పిటల్ డా॥ వై.వి.సరస్వతి, సంజీవని హాస్పిటల్ డా॥ పవిత్ర, సాదక్ హాస్పిటల్ డా॥ షేక్ జరీన, కౌన్సిలర్లు గానుగపెంట సమత, పూనిపర్తి ఉమ, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలిత, ఆవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు సముద్రాల మాధవీ లతలు మహిళలను శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వార్త స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేష్, అర్బన్ రిపోర్టర్ వల్లంకొండు వెంకటరమణ, రూరల్ రిపోర్టర్ గగ్గుటూరు మౌలాలితో పాటు కన్నయ్య, బండారు సురేష్ బాబు, అనిత్ పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

**పుల్లంపేట, మార్చి 8 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలం టి.కమ్మపల్లె గ్రామంలో సీతారాములస్వామి విగ్రహప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. ఈనెల 6వ తేది నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం 8వ తేదిన విగ్రహప్రతిష్ఠతో ముగించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాములస్వామి నూతన దేవాలయంలో ఈ విగ్రహప్రతిష్ఠగావించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు వివిధ రకాల కార్యక్రమాలను దేవాలయ నిర్వాహకులు నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ప్రజలు, భక్తులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొన్నారు.

# సమాజానికి మహిళే ఒక నిఘంటువు

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 8 ప్రభాతవార్త**



సమాజంలో మహిళకే పుట్టుకతో కూడిన ఏర్పాట్లు మహళతోనే సాధ్యమని మహిళే మనుగడ అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైసిపి కార్యాలయంలో మహిళలకు చీరలను, బహుమతులను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సృష్టికర్త మహిళేనని, మహిళలు ఉన్నచోట దేవతలు పూజింపబడుతారని, అందుకే ఈ నిదర్శనం మహిళకే దక్కుతుందని అన్నారు. పుట్టుక, మరణం ఒక మహిళకే ఏర్పాటు అవుతుందని ఆనాడు బ్రహ్మదేవులు ఏర్పాటు చేసిన సంకల్పమేనని ఆయన అన్నారు. ముఖ్యంగా దేశచరిత్రలో సృష్టికి మూలం స్త్రీ అని ఆమె లేనిదే సమాజం లేదని ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళను గౌరవించడం నేర్చుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. అనంతరం వైసిపి కార్యాలయంలో మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, సుధాకర్‌రాజు, వైసిపికి చెందిన అతిరథ మహారథులు పాల్గొన్నారు.

# ప్రతివిద్యార్థి సంతకం ఒక ఆటోగ్రాఫ్ కావాలి

**వేంపల్లె, మార్చి 8, ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థి సంతకం ఒక ఆటోగ్రాఫ్ అయ్యేలా ఉన్నత శిఖరాలకు చేరాలని సమగ్రశిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలోని అక్షర బాలికల జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ విజయభారతి ఆధ్వర్యంలో ఫేర్‌వెల్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, ఆరోగ్యం, తదితర అంశాల గురించి వివరించారు. విద్యార్థులు ఉన్నతస్థానాలు చేరుకోవాలంటే నిర్దేశిత లక్ష్యాన్ని అలవరచుకుని సాధించాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, తదితరులు ప్రసంగించారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చందన, అధ్యాపకులు రిజ్వాన, మస్తాని, శ్యామల, అరీఫా, కల్యాణి, షాహీన్, గాయత్రి, సుబాన్, విజయ్‌కుమార్‌రెడ్డి, సురేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల వెల్లువ

## ఆంధ్రప్రదేశ్‌లో బడా పారిశ్రామికవేత్తల విజయపరంపర : ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 8 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో బడా బడా పారిశ్రామికవేత్తల పెట్టుబడులకు నిలయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతర కృషితో ఎంతో ఉన్నతస్థాయికి పెట్టుబడులు లభించాయని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో పారిశ్రామికవేత్తల కార్యక్రమం విజయదుందుబి మోగించిన నేపథ్యంలో స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి భారీఎత్తున కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో కార్యకర్తలకు ఘనంగా విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో దిగ్గజాలైన ముఖేష్‌అంబానితో పాటు ప్రముఖులు ఈ పెట్టుబడుల కార్యక్రమానికి హాజరై 9 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాది కల్పించేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సెమినార్ కార్యక్రమాన్ని విజయపథంగా నిర్వహించినందుకు దేశచరిత్రలో ఇంతటి పెట్టుబడుల కార్యక్రమం విజయవంతం కావడం ఒక గొప్ప విశేషమని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యకృషీవలుడని కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గత ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ఉత్తిత్తి కార్యక్రమాలను నిర్వహించి నిరుద్యోగులకు శఠగోపం పెట్టారని అన్నారు. అయితే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏకైక నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో దిట్ట... పారిశ్రామీకరణలో గొప్ప నిఘంటువు అని కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. పారిశ్రామీకరణ వ్యవస్థలో రైల్వేకోడూరు నియజకవర్గానికి కూడా చక్కటి పెట్టుబడులు రానున్నాయని కొరముట్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీఎత్తున కేక్ కట్‌చేసి రైల్వేకోడూరుకు చెందిన ప్రముఖులు పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివసాయితో పాటు ప్రముఖులకు కేక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బుడిగి శివయ్య, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, రాఘవరాజపురం దొంతిరెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మల్లు రాజారెడ్డి, బిసి విజిలెన్స్ మెంబరు బత్తల సుబ్రమణ్యం, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్‌కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజుతో పాటు అన్వర్ బాషా, వైఎస్ కరిముల్లా, రమేష్, సుధాకర్‌రాజు, సుదర్శన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

